**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02-12-2016.**

# <u>పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్ర లయోలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాల నందు ది.03.12.2016 నుండి ది.09.12.2016 వరకు రెండు దఫాలుగా **ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు (యు.పి.ఎస్.సి) వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్స్ మెయిన్ పరీక్షలు** జరుగనున్నది.

ఈ పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అంవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో పరీక్షలు జరుగబోవు కేంద్రాల వద్ద **<u>ది.03.12.2016 నుండి ది.09.12.2016 వరకు '144(2) సి.ఆర్.పి.సి.సెక్షన్'</u>** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

" 144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి అయుధాలు, రాళ్ళు పట్టుకుని తిరుగరాదు.

--xx--

**<u>విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయము</u>**

***పత్రికా ప్రకటన     తేది.29-11-2016***

***దారి దోపిడికి పాల్పడిన నిందితుల అరెస్ట్***

*ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ డి. గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు సి.సి.ఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది. 29-11-2016న రామవరప్పాడు రింగ్ సమీపంలో నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి, వారి వద్ద నుండి సుమారు లక్ష రూపాచల విలువైన బంగారం మరియు నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.*

*నిందితులు విజయవాడలోని మధురానగర్‌కు చెందిన కోట్ల దుర్గాప్రసాద్ (21సం). సాజుబల్లి అజయ్ కుమార్ (20సం) గుణదలకు చెందిన తోటా రవికిరణ్ (20సం) మరియు మొదిలి సాయి (20సం). వీరు నలుగురు వేరు వేరు పనులు చేసుకుంటూ ఉంటుంటారు. ఈ క్రమంలోనే వీరందరూ మధురానగ్ సమీపంలో పనిచేసే క్రమంలో పరిచయం పెంచుకుని స్నేహితులుగా*